తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం

12 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

ఐదు గ్యారంటీలు అమలు చేశాం ఇంకో గ్యారెంటీ త్వరలో అమలు చేస్తాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 11, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బొప్పాపూర్ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గం ఎన్నిక కాగా నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు గ్యారంటీలు అమలు చేశామని ఇంకో గ్యారెంటీ త్వరలో అమల చేస్తామని, 2014లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 8లక్షల 12వేల కోట్ల అప్పు చేసిందని, 70 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 13 మంది ముఖ్య మంత్రులు పరిపాలించారన్నారు. 70 సంవత్సరాలలో 75వేల కోట్ల అప్పు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరాం సాగర్, నాగార్జున ప్రాజెక్టు, ఎల్ఎండి, జూరాల, శ్రీశైలం, ఎల్లంపల్లి తదితర ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందన్నారు. అప్పుడు కూడా పేదలకు పెన్షన్‌తో పాటు అనేక సంక్షేమ ఫలాలు ఇవ్వడమైందన్నారు. అప్పు ఇంతగానం ఎందుకు అయింది అంటే కాళేశ్వరం కట్టామని, ఇప్పుడు ఆ కాళేశ్వరం కూలిపోవడం జరిగిందన్నారు. అవినీతి అక్రమాలకు గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. ఆనాడు కరోనా సమయంలో ప్రతి పక్షంలో ఉండి ప్రభుత్వానికి సహకరించామన్నారు. ఈ నెల19న సీఎం రేవంత్‌రెడ్డి సభ సిద్దిపేటలో భారీ ఎత్తున ఏర్పాటు చేశామన్నారు. ఇందిరాగాంధీ తూటాలకు బలై 42 సంవత్సరాలు అవుతుందన్నారు. ఇందిరమ్మ పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సిద్దపేట నుండే ఇందిరాగాంధీ జీవిత భీమాను ప్రవేశపెటనున్నామన్నారు. ప్రపంచలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ జీవిత భీమాను ప్రతి ఒక్కరికి అందజేయనున్నామని, సిద్దిపేటలో మహిళలకు చిలకపచ్చ చీరలను అందిస్తామని, గతంలో నీలిరంగు చీరలను అందజేశామన్నారు. బంటరి మహిళలకు, డయాబెటిస్ పేషంట్లకు, ఎయిడ్స్ పేషెంట్లకు, కార్మికులకు పెన్షన్ ఇవ్వబోతున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక రోజుకు 18 గంటల పాటు కష్టపడిపరిసాలన అందిస్తున్నారన్నారు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన ఏ ఒక్క స్కీం రద్దు చేయకుండా అమలు చేయడం జరుగుతుందని, బిఆర్ఎస్, బిజెపి రెండు కూడా ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర పనుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గాయం

- ఆస్పత్రికి తరలించి చికిత్స
- కథలాపూర్ మండలం ఇప్పపల్లిలో ఘటన.
- ఫోన్‌లో పరామర్శించిన సీఎం రేవంత్

వేములవాడ, నవంబర్ 11 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాలికి స్వల్ప గాయమైంది. ఆయన ఓ కార్యక్రమానికి హాజరైన క్రమంలో అనుకోని విధంగా ప్లెక్సీకి సంబంధించిన బాండ్ కాలికి అంటుకోవడంతో తీవ్ర నొప్పి కలిగింది. పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని ఆయనను పరామర్శించారు.కాగా ప్రభుత్వ విషయం గమనించిన వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ఆయన కాలికి అంటుకున్న ప్లెక్సీ బాండ్‌ను సురక్షితంగా తొలగించి తగిన చికిత్స అందించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గాయాలయ్యాయన్న వార్త తెలుసుకున్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు



విప్ ఆది శ్రీనివాస్ కు కాలికి గాయమైనట్లు విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి పై వివరాలు తెలుసుకున్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్



కోనరావుపేట(జనంసాక్షి):

పల్లెలు, గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, భూక్య రెడ్డి తండా గ్రామంలో గిరిజన ప్రత్యేక నిధుల ద్వారా కోటి రూపాయల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని భూక్య రెడ్డి తండా గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ నియోజకవర్గంలోని భూక్య రెడ్డి తండా సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి శంకుస్థాపన చేశారని లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన తండాలు పల్లెల అభివృద్ధికి అన్ని విధాల సహకారం చేస్తుందని మారుమూల మండలమైన కోనరావుపేట మండలంలోని చిన్న గ్రామపంచాయతీ అయిన భూక్య రెడ్డి తండాలో ఒక సిసి రోడ్డు నిర్మాణానికే కోటి రూపాయల నిధులు ఎస్సీ ఎస్టీ స్పెషల్ ఫండ్ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడమే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు నిదర్శనం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కోట నదులు కేటాయించి సొంతింటి కలను ఇంటిలోని గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ మా లక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణము చదువుకునే పేద గిరిజన షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ వంటి అనేక పనులు చేస్తున్నారని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి మార్కెట్ కమిటీ, పాక్స్ చైర్మన్ లు, అన్ని గ్రామాల సర్పంచులు రాజకీయ నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 11(జనం సాక్షి); స్వాతంత్ర సమర యోధుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి, ఇంచార్జి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జయశ్రీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ ప్రాంతాలలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

ఫ్లాట్ల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి: రాష్ట్రంలోని నగర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ‘ ×ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టి, అందుబాటు ధరల్లో ఫ్లాట్ల కేటాయింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలోని నిజామాబాద్ సహా గ్రేటర్ వరంగల్, హనుమకొండ, నల్గొండ, మహబూబ్ నగర్ మొత్తం ఐదు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలు జరిపి, అర్హులైన వారికి ఫ్లాట్లు కేటాయించాలని నిర్ణయించిందని అన్నారు.ఇందులో భాగంగా నిజామాబాద్ నాగారం ప్రాంతంలో గల ఆర్‌జీకే కాలనీలో ఇందిరమ్మ టవర్ నిర్మాణం జరిపి 480 ఫ్లాట్ల కేటాయింపు కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందన్నారు.

ఫ్లాట్ విస్తీర్ణం, ధర, ప్రభుత్వ రాయితీ వివరాలు

ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులుగా నిర్ణయించారని, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందించనుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన



స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి, ఒక్కో ఫ్లాట్‌కు లబ్ధిదారుడు తన వాటా రూపంలో రూ. 3.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తాత్కాలికంగా నిర్ణయించారని తెలిపారు.

దరఖాస్తు రుసుము, ఈఎండీ వివరాలు

ఒక్కో దరఖాస్తుకు రూ. 100 (తిరిగి చెల్లించబడదు) రుసుము ఉంటుందని, ఈఎండీ / టోకెన్ అడ్వాన్స్ కింద రూ. 10,000 చెల్లించాలని అన్నారు. ఫ్లాట్ కేటాయింపు జరగని వారికి ఈఎండీ తిరిగి వాపసు చేస్తారని తెలిపారు. ఫ్లాట్ కేటాయింపు జరిగిన వారికి ఈ మొత్తాన్ని లబ్ధిదారుడి వాటాలో సర్దుబాటు చేస్తారని అన్నారు.

వార్తా లోపలి పేజీలో

53 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే పీఆర్సీ అమలు చేయాలి

53 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని వెంటనే అమలుపరచి, మేనిఫెస్టోలో ప్రకటించినట్లు సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ అమలుపరచాలి

తపస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య డిమాండ్

గన్నేరువరం, నవంబర్ 11 (జనంసాక్షి):
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గన్నేరువరం మండలంలో మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలైన రంగనాయకపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి, హన్మాజీపల్లి, మైలారం, ఖాసీంపేట, పారువెల్ల, గన్నేరువరం మొదలైన పాఠశాలల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్‌కు మద్దతుగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తపస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య మాట్లాడుతూ... విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ నిరంతరం పోరాడుతూ సమస్యల సాధనలో ముందుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 53 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ ను రద్దుచేసి ప్రభుత్వ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు ఓపీఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంబద్ధమైన జీవో 25ను సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు 010 హెడ్ కింద జీతాలు చెల్లించి ప్రభుత్వంలో విలీనం చేయాలని, అక్కడ కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు న్యాలమడుగు శ్రీధర్, అన్నమరాజు సంపత్



కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు రాచకొండ సాయి శిరీష, జిల్లా కార్యదర్శి వంగల రాజమౌళి, మండల అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, గుండ కిరణ్, డి. శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాముల నరేందర్, భీమనాథుని రామానుజన్, మద్దిరాల శ్రీలత, గుర్రం శ్రీలత, అలిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సంగం సహకార సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి

టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్

బోధన్, నవంబర్ 11 (జనంసాక్షి) :
సంగం సహకార సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. బుధవారం బోధన్ మండలం సంఘం సహకార సంఘం చైర్మన్ గా మాణిక్ విఠల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంగం సహకార సంఘం అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సంఘం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి విన్నవించడం జరుగుతుందన్నారు. గతంలోని లేనిపోని అపోహలతో సంఘం అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రస్తుత పాలకవర్గం ప్రత్యేక కార్యచరణలతో ముందుకు సాగి సంఘాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మాణిక్ విఠల్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు, సంగం గ్రామ మాజీ సర్పంచ్ హన్మంత్ రెడ్డి, సహకార సంఘం కార్యదర్శులు అశోక్ కుమార్, హన్మాండ్లు, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, సంగం గ్రామ సర్పంచ్ ఆరిఫ్, ఉపసర్పంచ్, సహకార సంఘం చైర్మన్ కోట పోత రెడ్డి, మద్దినేని శ్రీనివాసరావు, సూరే రవి, సార్గం రాధిక పోతరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వామన రత్నకుమారి పామేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సుంకరి సాయిలు, గోపాల్ రెడ్డి, ముత్తారెడ్డి, ప్రతాప్ రెడ్డి, బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, మాగిరి పోశెట్టి, మాజీ అధ్యక్షులు పాషా, సంజీవ్ రెడ్డి, గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం

పోరాడిన నేత దేశిని చిన్నమల్లయ్య..!



మంథని, నవంబర్, 11 (జనంసాక్షి) :
గీత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం చట్టసభలో గళమెత్తిన మాజీ శాసనసభ్యుడు దేశిని చిన్నమల్లయ్య సేవలు చిరస్మరణీయమని మంథని గౌడ సంఘం నాయకులు కొనియాడారు. ఆయన తొమ్మిదో వర్ధంతి సందర్భంగా బుధవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని గౌడ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మంథని ప్రధాన కార్యదర్శి ఏగోళపు చిన్న శంకర్ గౌడ్, మేడగోని రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ, శాసనసభలో గీత కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం దేశిని చిన్నమల్లయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు. గీత కార్మికుల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ గీత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు, సంఘం నాయకు లు పాల్గొని దేశిని చిన్నమల్లయ్యకు ఘనంగా నివాళు లర్పించారు.

మృతి చెందిన న్యాయవాది కుటుంబానికి బార్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సహాయం



కరీంనగర్ లీగల్, నవంబర్ 11 (జనంసాక్షి):
కరీంనగర్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది ఉదయ్ కిరణ్ అక్టోబర్ 31న మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు పలువురు న్యాయవాదులు ముందుకొచ్చారు. బుధవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు రూ.10 వేలు, సీనియర్ న్యాయవాది కుసుంబ కృష్ణారావు రూ.5 వేలు, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ రూ.5 వేల చొప్పున విరాళంగా అందించారు.ఈ మొత్తాన్ని వారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, కార్యదర్శి సుంకె దేవకిషన్‌కు అందజేశారు. మృతి చెందిన న్యాయవాది కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచిన దాతల ఔదార్యాన్ని అభినందించారు. న్యాయవాదుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవలసిందిగా కోరారు.

ఎన్నికలకు హామీని నిలబెట్టుకున్న రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్

సొంత ఖర్చులతో 500కోతులను పట్టుకొని ..మంథని అడవికి తరలింపు..

గ్రామస్తుల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యం.. ఊపిరి పీల్చుకుంటున్న రేకొండ ప్రజలు.

చిగురుమామిడి నవంబర్ 11(జనంసాక్షి):
గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.గ్రామంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడదను వదిలించేందుకు బుధవారం ఆయన తన సొంత ఖర్చులతో దాదాపు 500కోతులను ప్రత్యేక బృందాల ద్వారా గ్రామంలోని పెద్దమ్మ పల్లె వద్ద పట్టించారు.అనంతరం ఆ కోతులను సురక్షితంగా మంథని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు సర్పంచ్ వివరించారు.గత సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాన్ని కోతుల రహితంగా మారుస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని సర్పంచ్ అల్లెపు సంపత్ అక్షరాలా నిలబెట్టుకుంటున్నారు.సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన అనేకసార్లు కోతులను పట్టించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.అయినప్పటికీ, ఇటీవల మళ్లీ కోతుల సంఖ్య పెరగడం గ్రామస్తులను, రైతులు తీవ్ర ఇబ్బందులు పేడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్,తక్షణమే స్పందించి ఈ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడద వల్ల ఇళ్లను వదిలి బయటకు రాలేక పోతున్నామని, పంటలు దెబ్బతింటున్నాయని, ఊరిలో కుక్కల బెడద కూడా తోడవడంతో తీవ్ర ఆందోళనతో సహవాసం చేయాల్సి వస్తోందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ సంపత్ ఎన్ని కోతులు పట్టించినా, ప్రజలకు శాశ్వత ఉపశమనం లభించే వరకు తన వంతు కృషిని కొనసాగిస్తానని,గ్రామ సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ చొరవపై రేకొండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు కోతులు,కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, కుక్కలు,కోతులు ప్రజలపై దాడి చేస్తున్నాయని తగు జాగ్రత్త తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్,వార్డు సభ్యులు పిట్టల సరోజన వెంకట్రాజం కోరారు.



నర్మాలలో అంబేద్కర్ యువజన మాదిగ సంక్షేమ సంఘం

మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం

పలువురు ప్రముఖులకు ఘన సన్మానం

గంభీరావుపేట, నవంబర్ 11, జనంసాక్షి:
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన మాదిగ సంక్షేమ సంఘం మినీ ఫంక్షన్ హాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఎక్సైజ్ డీఎస్పీ చంద్రశేఖర్, మాదిగ సంఘం అధ్యక్షుడు నరసయ్య, ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ హమీద్, చంద్రం చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, ప్రముఖులను మాదిగ కుల పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, ఎంఈఓ గంగారం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకునూరి రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకుడు రాగుల మహేందర్, బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఓరుగంటి నరసింహులు పాల్గొన్నారు.అలాగే మాదిగ సంఘం సభ్యులు కళ్యాణ్ కుమార్, రంజిత్, నర్సింలు, శ్రీనివాస్, ధర్మేందర్‌తో పాటు సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు. మినీ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొన్నారు.



మహా పాదయాత్రకు గన్నేరువరం నుంచి 1000 పైగా మందిని తరలింపు!

◆కాంగ్రెస్ అసత్య ప్రచారాలను ప్రజాక్షేత్రంలో తిప్పికొడదాం

◆కరీంనగర్‌లో బండి సంజయ్ నాయకత్వంలో మహా పాదయాత్ర

◆బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్



గన్నేరువరం, నవంబర్ 11 (జనంసాక్షి):
ఈ నెల 18న కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు గన్నేరువరం మండలం నుంచి వెయ్యి మందికి పైగా కార్యకర్తలను తరలించే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లు బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ తెలిపారు. మహా పాదయాత్ర సన్నాహక సమావేశం సందర్భంగా బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నీకేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్, తదితర విపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టేందుకే ఈ మహా పాదయాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కో-ఆర్డినేటర్ సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లక్ష్యంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అక్రమాలను సరిచేయడం అవసరమని, సుప్రీంకోర్టు సైతం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సహేతుకమైనదిగా స్పష్టం చేసిందని తెలిపారు. మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదా అని ప్రశ్నించారు. ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉంటే వాటిని తొలగించి ఒకే చోట ఓటు హక్కు ఉండేలా చూడటం, ఓటు హక్కు లేని అర్హులకు హక్కు కల్పించడం, అక్రమంగా విదేశాల నుంచి వలస వచ్చి ఓటు హక్కు పొందిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం ఎన్నికల వ్యవస్థ పారదర్శకతకు అవసరమని అన్నారు. ఈ అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గత పన్నెండున్నర సంవత్సరాలుగా దేశంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అవినీతి ఆరోపణలకు తావులేని పారదర్శక పాలన అందిస్తున్న విషయాన్ని, ప్రపంచ దేశాలు సైతం మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు, మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గన్నేరువరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను సమీకరించి వెయ్యి మందిని కరీంనగర్‌లో జరిగే పాదయాత్రలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 18న జరిగే మహా పాదయాత్రను విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని తిప్పర్తి నీకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బొమ్మాడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాంతలా శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి చెకిళ్ల చంద్రయ్య, బండి తిరుపతి, మచ్చ బాలరాజు,గజ నర్సింహస్వామి, మునిగంటి సత్తయ్య,పుల్లెల జగన్,జెల్ల ఎల్లయ్య, కర్ర శ్రీకాంత్ రెడ్డి, చొక్కాల్లా రాజకుమార్, చింతల మహేష్, అటికం రమేష్, బోయిని వేణు, జిల్లా కుమార్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళా ఎమర్జింగ్ స్టార్స్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తొలిరోజు మరిగోల్డ్-హెచ్, లోటస్-6 జట్ల విజయం

కరీంనగర్ టౌన్ , నవంబర్ 11, (జనంసాక్షి)
కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ మహిళా ఎమర్జింగ్ స్టార్స్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారిణులు, 20 మంది ఫిజియోలు, ఇతర సిబ్బందితో కలిపి మొత్తం 250 మంది పాల్గొంటున్నారు.టోర్నమెంట్‌లో భాగంగా తొలిరోజు ఉదయం రోజ్‌జ్-ఏ, మరిగోల్డ్-హెచ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రోజ్‌జ్-ఏ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన మరిగోల్డ్-హెచ్ జట్టు 17.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టీ. సంజన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.మధ్యాహ్నం హైబిస్కస్-బి, లోటస్-6 జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హైబిస్కస్-బి జట్టు 18.5 ఓవర్లలో 59 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన లోటస్-6 జట్టు 6.6 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టిన లోటస్-6 జట్టు క్రీడాకారిణి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆగంరావు, మనోహరరావు, ఉపాధ్యక్షులు మారెందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఏరువాకర్ రావు, కోశాధికారి బండి శ్రవణ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు హనుమంతకృష్ణగౌడ్, విద్యాసాగరరావు, అజిల్, తెలంగాణ క్రికెట్ ఇన్‌చార్జి సంవీత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ఇన్‌చార్జులు కేడీసీఏ తరఫున మురళీధరరావు వివరాలు వెల్లడించారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన టాటా ఏసీ..

తప్పిన పెను ప్రమాదం

ముస్తాబాద్ నవంబర్ 11 (జనంసాక్షి)
ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముస్తాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న టాటా ఏసీ వ్యాన్, రహదారి పక్కన నిలిపి ఉంచిన మహర్షి స్కూల్ బస్సును వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. రాఘవపూర్ నుంచి విద్యార్థులను తీసుకెళ్లేందుకు సిద్దిపేటకు బయలుదేరిన టాటా ఏసీ వ్యాన్ ముస్తాబాద్ మీదుగా వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. మరోవైపు స్కూల్ బస్సు డ్రైవర్ మూత్ర విసర్జన కోసం బస్సును రహదారి పక్కన నిలిపి వెళ్లిన సమయంలో వేగంగా వచ్చిన టాటా ఏసీ ఒక్కసారిగా వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏసీ వ్యాన్ సగ భాగం సగానికి పైగా నుజ్జునుజ్జు కాగా, స్కూల్ బస్సు వెనుక భాగం తీవ్రంగా దెబ్బతిని అద్దాలు పగిలిపోయాయి. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో విద్యార్థులు లేకపోవడం, టాటా ఏసీలోనూ ఎవరు లేకపోవడంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.





మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

రామగిరి జనంసాక్షి :
ఎస్ అండ్ పీసీ (ఆర్.జి-3) విభాగంలో ఫిమేల్ జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చందుపట్ల సరిత తండ్రి సంధి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గోదావరిఖనిలోని మల్లారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సంధి మల్లారెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్, బోయినపల్లి శ్రీకాంతరావు, ఆర్.జి-3 డివిజన్ అడ్వైజర్ పోతరాజు రవి, సీనియర్ నాయకులు గుండెవేణి నర్సింగరావు తదితరులు పాల్గొని మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కీ.శే. కె.వి.నారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరమైన జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల..



జమ్మికుంట, నవంబర్ 11 (జనంసాక్షి):
కీ.శే. కె.వి. నారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయమని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ నన్న రామస్వామి అన్నారు.జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల వ్యవస్థాపకులు కీ.శే. కె.వి. నారాయణ రెడ్డి విగ్రహాన్ని పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుల చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఒక గొప్ప లక్ష్యంతో 1965 సంవత్సరంలో నారాయణ రెడ్డి జమ్మికుంటలో ఆదర్శ కళాశాల పేరు మీదగా కళాశాలను స్థాపించారన్నారు.
ఆనాడు జమ్మికుంటలో కళాశాలను ఏర్పాటు చేయడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంగా మారిందన్నారు.నాటి నుండి నేటి వరకు వేలల్లో విద్యార్థులు చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు.అలాంటి గొప్ప నాయకుడు ఈ కళాశాలను స్థాపించడం ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ ,పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు మీర్ అహ్మద్ హుస్సేన్,మొలుగూరి సదయ్య,మైస మహేందర్,అన్వర్ బాబు,డా.కె.రాజేంద్రం,బచ్చు భాస్కర్,శివకుమార్,ఆకుల రాజేందర్,టంగుటూరి రాజ్ కుమార్,జగదీశ్వర్,సయ్యద్ సజ్జు, ప్రసాద్,సుధాకర్,సాయికుమార్,అరుణ్ రాజ్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే

చొప్పదండి, నవంబర్ 11 (జనంసాక్షి):



చొప్పదండి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం కోసం రావాలని మినిష్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆహ్వానించారు , ఈ ఆసుపత్రి ప్రారంభంతో చొప్పదండి మండలంతో పాటు చుట్టు పక్కల ఉన్న నాలుగు మండలాల ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వారి వెంట చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి తదితరులు ఉన్నారు..

క్రీడా సంబరాలకు శ్రీకారం

- కృష్ణవేణి స్కూల్స్‌లో ఘనంగా ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ ఈవెంట్స్ - 2026 ప్రారంభం
- నాలుగు రోజుల పాటు అథ్లెటిక్స్, టీమ్ గేమ్స్ పోటీలు..
- అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు..



గోదావరిఖని, జనంసాక్షి:

విద్యతోపాటు క్రీడారంగంలోనూ విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను చాటుకునేలా, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో కృష్ణవేణి స్కూల్స్, గోదావరిఖని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు రోజుల ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ ఈవెంట్స్ -2026 బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కొనసాగనున్న ఈ క్రీడా పోటీలు పాఠశాల ప్రాంగణంలో క్రీడా సందడిని నింపాయి.

ఈ క్రీడా వేడుకల ప్రారంభోత్సవానికి పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని సాధించాలని సూచించారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక పరిపక్వత, క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమయ పాలన వంటి సుగుణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ అంతర్లీనంగా ఉంటుందని, దానిని గుర్తించి సరైన వేదిక కల్పించి ప్రోత్సహించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, పట్టుదలతో ముందుకు సాగినప్పుడే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు క్రీడాస్ఫూర్తి, పరస్పర సహకారం, జట్టుగా పనిచేసే నైపుణ్యం అభివృద్ధి చెందుతాయని వివరించారు.

అథ్లెటిక్స్, టీమ్ గేమ్స్‌లో హోరాహోరీ పోటీలు:

నాలుగు రోజులపాటు నిర్వహించనున్న ఈ క్రీడా సంబరాల్లో విద్యార్థుల శారీరక సామర్థ్యం, వేగం, బలం, నైపుణ్యం, సమన్వయాన్ని పరీక్షించేలా వివిధ క్రీడా విభాగాల్లో పోటీలను రూపొందించారు.

అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్ జంప్ వంటి ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా టీమ్ గేమ్స్ విభాగంలో ఖోఖో, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలన్నింటినీ అండర్-14, అండర్-17 వయో విభాగాల్లో నిర్వహిస్తుండగా, బాలురు, బాలికలకు ప్రత్యేకంగా పోటీలు ఏర్పాటు చేశారు. తద్వారా ప్రతి విద్యార్థికి తన సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం:

క్రీడలు కేవలం పతకాలు, బహుమతులు సాధించడానికే పరిమితం కావని, విద్యార్థుల జీవితానికి అవసరమైన విలువలను నేర్పించే గొప్ప సాధనాలని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. క్రీడల ద్వారా ఐక్యతాభావం, పరస్పర గౌరవం, సహనం, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వం అలవడతాయని తెలిపింది. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడారంగంలోనూ తమదైన ముద్ర వేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వెల్లడించింది. ప్రతి విద్యార్థిలోని అంతర్గత ప్రతిభను గుర్తించి, దానికి తగిన ప్రోత్సాహం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడింది.కృష్ణవేణి స్కూల్స్ ప్రాంగణంలో ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాలనే ఉత్సాహంతో విద్యార్థులు పోటీల్లో పాల్గొంటుండగా, పాఠశాల వాతావరణం క్రీడా సంబరాలతో సందడిగా మారింది.విద్యతో విజయం? క్రీడలతో ప్రతిభకు ప్రోత్సాహం అనే ఆశయంతో ముందుకు సాగుతున్న కృష్ణవేణి స్కూల్స్, విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలను ఒక ముఖ్యమైన వేదికగా మలుస్తూ నిర్వహిస్తున్న ఈ నాలుగు రోజుల క్రీడా వేడుకలు విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపుతున్నాయి.



రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొన్న గుంజపడుగు సర్పంచ్ సంధ్య

జిల్లా నుండి ఇద్దరికే అవకాశం

మంథని, నవంబర్ 11, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధుల నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు హైదరాబాద్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.లో నవంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో గుంజపడుగు సర్పంచ్ దండెవేనా సంధ్య బానేష్ కు అరుదైన అవకాశం లభించింది. ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి కేవలం ఇద్దరు మహిళా సర్పంచులు మాత్రమే ఎంపిక కాగా, వారిలో మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని మహిళా ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో భాగంగా గ్రామసభ నిర్వహణ, సమాచార హక్కు చట్టం, గ్రామ పంచాయతీ పరిపాలన, మహిళా ప్రజాప్రతినిధుల హక్కులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు మరియు ప్రభుత్వపథకాల అమలుపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సంద ర్భంగా గుంజ పడుగు గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ.. "మహిళా ప్రజాప్రతినిధులకు ఇలాంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొనే గొప్ప అవకాశాన్ని కల్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు. మహిళా సర్పంచులుగా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శకమైన పరిపాలనలో మరింత బాధ్యతా యుతంగా పనిచేయడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడు తుంది. మాకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, అలాగే సహకరించిన పెద్దపల్లి జిల్లా అధికారులకు, మంథని మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, అను భవాన్ని గుంజపడుగు గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలను
వెంటనే ఏర్పాటు చేయాలి
సిపిఐ నాయకులు డిమాండ్

గన్నేరువరం, నవంబర్ 11 (జనంసాక్షి):

గన్నేరువరం మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సిపిఐ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే వరి కోతలు మొదలై కేంద్రాలకు వడ్లు వస్తున్నాయని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల వద్ద దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దళారులు తూకం వేసే పద్ధతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వం చొరవ చూపి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి, మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, గన్నేరువరం గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, మండల నాయకులు ఎండీ నయీమ్, బుట్ల భాస్కర్, రాపోలు రాజమల్లు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుదాం.. ఎల్ నినోను అడ్డుకుందాం..!
◆నీటి కొరత రాకుండా గ్రామ పంచాయతీలు ఇప్పటి నుండే అప్రమత్తం కావాలి
◆ ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారుల వెల్లడి

కమాన్ పూర్ , నవంబరు 11, (జనంసాక్షి) : రాబోయే వేసవిలో ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీలు ఇప్పటి నుండే అప్రమత్తం కావాలని, నీటిని పొదుపుగా వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, నిత్యం పంపు ఆపరేటర్లతో మాట్లాడుతూ.. లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని మరమ్మత్తులు చేయించాలని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చెర్మన్ వైనాల రాజు, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మంథని ఆర్డబ్ల్యూఎస్ డిఈ రాజ్ కుమార్, ఎంపీడీవో సాదినేని ప్రియాంక లు సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఏలినో ప్రభావం.. రాబోయే రోజుల్లో రానున్న నీటి ఎద్దడిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే రోజుల్లో మిషన్ భగీరథ నీరు అందని యెడల తాగునీటి కొరతను నివారించేందుకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించేలా..ప్రతి గ్రామంలో ఎన్ని బోర్లు, బావులు, పైప్ లైన్లు ఉన్నాయో.. వాటిని వినియోగం లోకి తీసుకువచ్చేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. గ్రామంలో ఎక్కడెక్కడ నీరు లీకేజీ అవుతుందో గుర్తించి వెంటనే



మరమ్మతులు చేయాలని, ఒక చిన్న కారడం వల్ల కూడా రోజుకు వందల లీటర్ల నీరు వృథా అవుతుందని అవగాహన కల్పించారు. ఇంటి అవసరాలకు మించి నీటిని వాడవద్దని, పంటలకు, నిర్మాణ పనులకు, ఇతరత్రా వాటికి తాగునీటిని వాడవద్దని ప్రజలకు చెప్పాలన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, చేతిపంపుల వద్ద, బోరు బావుల వద్ద సైతం ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భ జలాలను కాపాడుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి, ఏ గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని, ప్రతి చుక్క నీటిని కాపాడుకుంటేనే వేసవిని ధైర్యంగా ఎదుర్కోగలమని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ డిఈ ఖలీల్ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్, గ్రిడ్ ఏఈ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, షీలారపు మల్లయ్య, బొంగోని సదయ్య, జంగిలి పోచాలు, పోలుదాసరి వనిత సాయికుమార్, బంగారు కళ్యాణి మహేష్, పల్లె నారాయణ మాధవి, పొనగంటి కుమార్, గుమ్మడి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్, గుమ్మడి సదయ్య, ప్రసాద్, జంజర్ల అమల, ప్రవల్లిక, అమీనా బాను, సాయి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు



ముస్తాబాద్ నవంబర్ 11 (జనం సాక్షి) కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు చేపడుతున్న పాదయాత్రలతో ప్రజలకు ఒరిగేదేమిటని ప్రశ్నించారు. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమయంలో ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజల కష్టాలు, రైతుల సమస్యలు గుర్తుకు రాని నాయకులకు ఇప్పుడు పాదయాత్రలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటుంటే, ఇక్కడ ముస్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రలు చేస్తే ప్రజలకు ఏం ప్రయోజనం ఉంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, చేసిన అభివృద్ధి, రాష్ట్రంపై మిగిల్చిన అప్పులపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలు వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉండాలని హితవు పలికారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19న సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ముస్తాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పెరిగిన అప్పులు, ప్రజాధనం వినియోగంపై అనేక ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో జరిగిన నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులపై ఉందన్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించిన నాయకులు ఇప్పుడు ప్రజల కోసం మాట్లాడుతున్నట్లు నటించడం కాకుండా గత పాలనలో చేసిన అభివృద్ధి, ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చెర్మెన్ ఆరుట్ల మహేష్, డైరెక్టర్ లు ఉపసర్పంచ్, గ్రామ అధ్యక్షులు యాత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు అధికారుల సూచన



గంభీరావుపేట, నవంబర్ 11, జనంసాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని, పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో రాజేందర్ ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో అరుణ, హార్టికల్చర్ అధికారి లోకేష్, వ్యవసాయ అధికారి సలావుద్దీన్, విద్యుత్ శాఖ ఏఈ ఆనంద్ కుమార్, మల్లారెడ్డిపేట సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ బాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

రెడ్డిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరాలపైపోలీసుల దాడి

:ఎస్ఐ ఆవుల తిరుపతి



వీణవంక నవంబర్ 11 (జనంసాక్షి)

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో వాగు ఒడ్డున కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న సదరు ప్రదేశానికి వెళ్లి ఆకస్మికంగా పేకాట రాయుళ్లపై దాడి చేయగా, మొత్తం12 మంది పేకాట ఆడగా 4 వ్యక్తులు పట్టుబడగా,మిగిలిన 8 మంది పోలీసులను గమనించి అక్కడి నుండి పరారయ్యారు.పట్టుబడ్డ వారు రాజు,రమేష్,రాజు,మిగతా 8 మంది ఆయా మండలానికి చెందిన పేకాట రాయుళ్లు అక్కడి నుండి పరారయ్యారు వారి వివరాలు వెంకటేష్,మొగిలి,రమేష్,అభి, శంకర్, వెంకటేష్, మధు గౌడ్,అజయ్,అశోక్, సంఘట స్థలంలో 5 ద్విచక్ర వాహనాలు, 2కార్లు, సంఘట స్థలంలో దొరికిన వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడమైనది.అంతే కాకుండా పట్టుబడిన పేకాటరాయుళ్ల వారి వద్ద నుండి రూ.39,940/-నగదు తోపాటు 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడమైనది.వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట స్థావరాలు కొనసాగితే తమకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ మోహన్,తోపాటు కానిస్టేబుల్స్,పాల్గొన్నారు.



కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో

దేశిని చిన్న మల్లయ్యకు ఘన నివాళి

చిగురుమామిడి నవంబర్ 11 (జనంసాక్షి):

కల్లుగీత కార్మిక ఉద్యమనేత,మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ దేశిని చిన్న మల్లయ్య 9వ వర్ధంతి వేడుకలు ఆయన స్వగ్రామమైన బొమ్మనపల్లిలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్న మల్లయ్య 21సంవత్సరాలు సర్పంచ్‌గా, ఇందుర్తి (హుస్నాబాద్) నుండి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఆదర్శంగా నిలిచారన్నారు.అసెంబ్లీ వేదికగా గీత కార్మికుల హక్కులు, పెన్షన్లు, ఎక్స్‌గ్రేషియా కోసం ఆయన చేసిన పోరాటాలు మరవలేనివని కొనియాడారు.ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్‌ను ?4 వేలకు పెంచాలని,ప్రమాద ఎక్స్‌గ్రేషియాను ?10 లక్షలకు పెంచాలని,సొసైటీ సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు.చిన్న మల్లయ్య పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, కోహెడ కొమురయ్య గౌడ్, చిన్న మల్లయ్య కుమారులు విప్లవ కుమార్, లక్ష్మణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి ప్రజల్ని రక్షించాలి

- జనావాసాలకు దూరంగా తరలించే చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్



హుజూరాబాద్, నవంబర్ 11 (జనంసాక్షి) : హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకురాలు, ఓసి జేఏసీ మహిళా అధ్యక్షురాలు పూసల ప్రభావతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ... కోతుల సంచారంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా, ఇంటి ఆవరణలో ఉండాలన్నా భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యానగర్ కాలనీలో గుంపులుగా సంచరిస్తున్న కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, ఇంటి పరిసరాల్లోని వస్తువులను చిందరవందర చేస్తున్నాయని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపైకి వెళ్లేందుకు భయ పడుతున్నారని అన్నారు. మహిళలు ఇంటి పనులు చేసుకునే సమయంలోనూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో కోతులు దాడులకు దిగుతూ గాయపరుస్తున్నాయ అన్నారు. కోతుల బెడద సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని కోరారు. మున్సిపల్ అధికారులు, సంబంధిత అటవీ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి కోతులను సురక్షితంగా పట్టుకుని జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించాలని పూసల ప్రభావతిరెడ్డి కోరారు.

గొర్రెల చోరీ - నిందితుల పట్టివేత

కోనరావుపేట(జనంసాక్షి):

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన ఎక్కాల దేవి నాగరాజుకు చెందిన గొర్రెల మంద నుంచి 44 గొర్రెలు దొంగలించబడ్డాయి ఈ మేరకు బాధితుడు కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం నిందితులు దండగల రాజు , గామ మహేశ్‌లను పట్టుకొని వారి వద్ద నుండి 11 గొర్రెలను సీజ్ చేసి రిమాండ్‌కి తరలించారు. మరొ నిందితుడు శేఖర్ పరారీలో ఉన్నాడని తెలిపారు.



మహా పాదయాత్ర విజయవంతం చేయాలి

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి



మల్యాల నవంబర్ 11 (జనంసాక్షి)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నవంబర్ 18 తేదీన నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం అధ్యక్షతన మహా పాదయాత్ర సన్నాహక సమావేశం కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ హాజరుకానున్న నేపథ్యంలో మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,తక్కలపల్లి సర్పంచ్ లత,మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, ఉప సర్పంచులు మల్లేశం, వినోద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం, మహిళ మోర్చా అధ్యక్షురాలు కటకం లత,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకపాక టైటాన్స్,రమ, పరశురాం,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తును తరిమేద్దాం : బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం!





కరీంనగర్, క్రైమ్ నవంబర్ 11 (జనంసాక్షి) :
చర్లబూత్కూర్ గ్రామంలో విస్తృత తనిఖీలు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు చర్లబూత్కూర్ గ్రామంలో కరీంనగర్ రూరల్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మోటార్ సైకిళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు.
అనంతరం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు మాదకద్రవ్యాల నిర్మూలన, యువత భవిష్యత్తు, ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ రూరల్ ఏసీపీ ఎ. విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై తమ ఆరోగ్యాన్ని, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కొంతమంది యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్‌కు అలవాటు పడి డబ్బులు కోల్పోతూ, అప్పులపాలై ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి మొబైల్ ఫోన్లను అప్పుడప్పుడు పరిశీలిస్తూ అనుమానాస్పద ఆన్‌లైన్ యాప్స్, గేమింగ్ యాప్స్ వినియోగిస్తున్నారా లేదా గమనించాలని సూచించారు. పిల్లలు కళాశాలలకు క్రమం తప్పకుండా వెళ్తున్నారా, చదువుపై దృష్టి పెడుతున్నారా అనే విషయాలను తెలుసుకునేందుకు తల్లిదండ్రులు నెలకు కనీసం రెండు, మూడు సార్లు కళాశాలలను సందర్శించి అధ్యాపకులతో మాట్లాడాలని కోరారు.అలాగే పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు, అనవసరమైన చిరాకు, బద్ధకం, కళ్లలో ఎర్రదనం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారి ప్రవర్తనను గమనించాలని సూచించారు. వారు ధూమపానం, మద్యపానం, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారేమో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడటం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలోని పెద్దలు, కుల సంఘాల నాయకులు, యువకులు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని యువత ప్రవర్తనను గమనించాలని, ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలవుతున్నట్లు లేదా అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వారి తల్లిదండ్రులకు తెలియజేసి, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాంటి యువతకు పోలీసుల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి మంచి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ముఖ్యంగా రైతులకు రైతుబంధు డబ్బులు జమ అయ్యాయా లేదా తెలుసుకోవాలని, మీ ఖాతాలో డబ్బులు పడ్డాయని చెబుతూ ఫోన్ చేసి ఓటీపీలు అడుగుతున్నారని, మరికొందరు లక్కీ డ్రా పేరుతో డబ్బులు వచ్చాయని ఆశ చూపిస్తూ వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు సేకరించి బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను కాజేస్తున్నారని వివరించారు. కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ బ్యాంకు వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీ నంబర్లు ఇతరులకు తెలియజేయకూడదని స్పష్టం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు, అనుమానాస్పద యాప్స్‌ను ఓపెన్ చేయకూడదని, డబ్బులు వచ్చాయని ఆశ చూపే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ . విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి , ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు, మహిళా కానిస్టేబుళ్లు సహా సుమారు 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ నరేష్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పురుషులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కరీంనగర్ రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ, జయంతి వేడుకలు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది నవంబర్ 11 (జనంసాక్షి)
భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా బుధవారం వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సమాజ చైతన్యం, దేశ అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన మహనీయుడు మౌలానా కలాం ఆజాద్ అన్నారు.స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రముఖ విద్యావేత్తగా ఆజాద్ చిరస్మరణీయుడని, ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11ను భారత ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన ఆజాద్ చిన్నతనం నుంచే అరబిక్,పారిశీకం, ఉర్దూ,గణితం, తత్వశాస్త్రం అభ్యసించారని, స్వీయ అధ్యయనంతో ఆంగ్లం, ప్రపంచ చరిత్ర, రాజకీయ శాస్త్రాన్ని ప్రావీణ్యం సంపాదించారని, బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా, హిందూ – ముస్లిం ఐక్యతను పెంపొందించడానికి 1912లో అల్ హిలాల్ అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడన్నారు. 1923 లో కేవలం 35 ఏళ్ల వయసులోనే కాంగ్రెస్ ప్రత్యేక సదస్సుకు అధ్యక్షుడిగా ఎన్నికై అప్పట్లో రికార్డు సృష్టించారని, అలాగే 1940 –1946 మధ్య మరోసారి కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశాడని, మహాత్మాగాంధీ తో కలిసి సహాయ నిరాకరణోద్యమం, ఖిలాఫత్ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని పలుమార్లు జైలు జీవితం గడిపారన్నారు.దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించి హిందూ– ముస్లింల సమైక్యత కోసం పరితపించారని,ఇండియా విన్స్ ఫ్రీడం గుబార్ –ఎ– ఖాతిర్ ఆయన రాసిన ప్రసిద్ధ గ్రంథాలని,1947 నుండి 1958 వరకు జవహర్ లాల్ నెహ్రూ కేబినెట్ లో తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని,1951 లో దేశంలోనే తొలి ఐఐటి ఖరగ్ పూర్,1953లో యుజిసి స్థాపనకు బలమైన పునాదులు వేశాడని, సాహిత్య అకాడమి, సంగీత నాటక అకాడమి, లలిత కళా అకాడమిల స్థాపనకు తోడ్పడ్డారన్నారు. సార్వత్రిక ప్రాథమిక విద్య, బాలికల విద్య,14 సంవత్సరాల వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం విశేష కృషి చేశారని, ఆజాద్ ఫిబ్రవరి 22, 1958 న న్యూఢిల్లీలో మరణించారన్నారు.ఆజాద్ సేవలకు గుర్తింపుగా 1992లో ఆయనకు భారతరత్న లభించిందని,విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధన దృక్పథం,సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడమే ఆజాద్ ఆశయాలకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,కంకెల్కార్ మోహన్,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,పులి శారద,విద్యార్థులు పాల్గొన్నారు.



ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్‌కు ఘన సన్మానం



గంభీరావుపేట, నవంబర్ 11, జనం సాక్షి:
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నియమితులైన ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్‌ను మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షుడు మేడ రవి, సంఘ సభ్యులు పాల్గొని భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేడ భాస్కర్ మాట్లాడుతూ తనను సన్మానించిన మాల కుల సంఘానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. మాల పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కరీంనగర్ మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్



ఇల్లంతకుంట, నవంబర్ 11 (జనంసాక్షి):
కరీంనగర్‌లో జరగబోయే బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్ పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దుర్శెట్టి సంపత్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధ శక్తులను ఎదుర్కొనేందుకు యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్, అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు దూది సుధీర్, కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కోశాధికారి పిల్లి గోపాల్, మండల నాయకులు ఓరెం భార్గవ్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, దండవేణి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌కు ఘనంగా సన్మానం

లింగంపేట్ నవంబర్ 11(జనంసాక్షి)

లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇటీవల బాధ్యతలు తీసుకున్న చైర్మన్ బుర్ర నారా గౌడ్ కు బుధవారం లింగంపేట్ గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా గత 15 రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని బాధ్యత చేపట్టినటువంటి చైర్మన్ సంఘం తరఫున శాలువా కప్పి పూల దండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారగోడు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి సాయ సహకారాలు అందిస్తానన్నారు. సంగం ఆర్థికంగా



ఎదగడానికి అందరూ కృషి చేయాలి అన్నారు. అందరి సహకారంతో కుల దైవం రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో లింగంపేట్ సింగిల్ విండో ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గౌడ సంఘం కు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారు. సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి గౌడ సంఘం సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గోపి గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నారా గౌడ్, మాజీ సర్పంచ్ పోత గోని శంకర్ గౌడ్, మనోహర్ గౌడ్, సాయ గౌడ్, రాజా గౌడ్, రవి గౌడ్, బుజ్జ గౌడ్, రామ్ చందర్ గౌడ్,చాణక్య గౌడ్, సంతోష్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, కృష్ణ గౌడ్, అంజగౌడ్ ,నారగౌడ్, ప్రవీణ్ గౌడ్ ,అరుణ్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు తదితరులున్నారు.

అంగన్వాడి టీచర్ పోస్టులకు అర్హుల, అనర్హుల జాబితా విడుదల

-16 వరకు అభ్యంతరాల స్వీకరణ

హుజురాబాద్, నవంబర్ 11 (జనంసాక్షి) :

ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు పరిధిలోని 16 అంగన్వాడీ టీచర్ల పోస్టులకు సంబంధించి అర్హుల, అనర్హుల జాబితాను సంబంధిత గ్రామపంచాయతీ లకు పంపినట్లు సిడిపివో ప్రవళిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హుల, అనర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించవలసిందిగా, డప్పు చాటింపు ద్వారా ఈ విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేయవలసిందిగా సర్పంచ్, కార్యదర్శులకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు గ్రామపంచాయతీ నోటీసు బోర్డుల ప్రదర్శించిన అర్హుల, అనర్హుల జాబితాను పరిశీలించవలసిందిగా సూచించారు. జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 16న సాయంత్రం 5 గంటల లోపు హుజూరాబాద్ కేసీ క్యాంపులోని దమ్మక్కపేట రోడ్డులో గల సిడిపివో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. నిర్ణీత గడువు తర్వాత వచ్చిన అభ్యంతరాలు స్వీకరించబోమని తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ రుద్రంగి వ్యక్తికి గాయాలు

రుద్రంగి నవంబర్ 11 (జనంసాక్షి)



రుద్రంగి మండలకేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి,రుద్రంగి కి చెందిన తుమ్మనపెల్లి జితేందర్ వాహనాన్ని మరో ద్విచక్రవాహనం ఢీ కొట్టి వెళ్లిపోవడంతో జితేందర్ తలకు గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి గణేష్,పైలెట్ అభిలాష్,ప్రథమ చికిత్స అందించి ఏరియా ఆసుపత్రికి తరలించారు.తన వాహనాన్ని ఢీ కొట్టి వెళ్లిన వాహనం ఎక్సెల్ వాహనంగా జితేందర్ గుర్తించారు.ఎంత పిలిచినా ఆగకుండా వెళ్లిపోయాడని తెలిపాడు. ఈ ఘనటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



మట్టి పరీక్షలు తప్పనిసరి

అనిల్ కుమార్ వ్యవసాయ అధికారి

లింగంపేట్ నవంబర్ 11(జనం సాక్షి)

రైతులు ఏసంగిలో మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం లింగంపేట మండలంలోన మాలోత్ సంగ్య నాయక్ తండా గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమం

నిర్వహించారు.ఈ సందర్భంగా లింగంపేట మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరిరక్షణకు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని, పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ఎరువులు మరియు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు సంబంధిత డీలర్ల వద్ద తప్పనిసరిగా బిల్లులు తీసుకొని భద్రపరచుకోవాలని తెలిపారు.పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని, నీటి పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. అదేవిధంగా పంటల వైవిధ్యకరణ ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సక్రు, ఉపసర్పంచ్ శివం , వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ ,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగ్గనిఒర్రె పనుల్లో నాణ్యత లోపాలు

మల్యాల నవంబర్ 11 (జనంసాక్షి)



మల్యాల మండల కేంద్రంలోని మల్యాల చెరువు వర్షాకాలంలో మత్తడి దుంకి సూరప్ప చెరువుకు వెళ్లే జగ్గని ఓర్రె మార్గాన్ని 2.46 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న జగ్గని ఓర్రె పనుల్లో నాణ్యత లోపించిందని విమర్శలు వస్తున్నాయి బుధవారం ఓర్రెకు ఇరువైపులా నిర్మించిన సైడ్ వాల్ సందుల్లో నాణ్యమైన మట్టితో నింపాలి కానీ కాంట్రాక్టర్ లాభార్జన కోసం కాలువలో నుంచి తీసిన మురుగు మట్టితోనే నింపుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.పనుల్లో నాణ్యత పూర్తిగా కొరవడిందని,కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని,అధికారుల పర్యవేక్షణ కరువైందని మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్,విహెచ్ పి నాయకులు ప్రజావాణిలో గతంలోనే ఫిర్యాదు చేశారు.



పంటల సాగులో సేంద్రియ పద్ధతులను పాటించాలి

జలాల్పూర్ న్యూస్ 11 నవంబర్ (జనంసాక్షి)

రసాయన రహిత ఆహార ధాన్యాలకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్నందున రైతులు వ్యవసాయంలో సేంద్రియ సాగు విధానాలను పాటించడం అలవాటు చేసుకోవాలి అని సహాయ వ్యవసాయ సంచాలకురాలు రాధిక తెలిపారు. మంగళవారం జలాల్పూర్ లో వ్యవసాయ యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ సాగు విధానాలు, జీవ ఎరువులు, నానో సాంకేతిక పరిజ్ఞానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏడిఏ మాట్లాడుతూ విచక్షణ రహితంగా వాడే రసాయనాలు, పురుగు మందుల వల్ల పంటల పెట్టుబడి పెరగడంతో పాటు వినియోగదారుల ఆరోగ్యం పై చెడు ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాల్సిన అవసరం ఉందని రైతులను కోరారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో రైతులకు సస్యరక్షణ చర్యలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెటీ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మూగ చిన్న భోజన, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, మండల ఉద్యాన అధికారి రుద్రవినాయక్, ఏఈఓ రేష్మ మరియు రైతులు పాల్గొన్నారు.



మున్సిపల్ పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నూతన పాలకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల

వివరాలు వెల్లడించాలని బీజేపీ కౌన్సిలర్ల వినతి

కామారెడ్డి నవంబర్,11 (జనంసాక్షి)

మున్సిపల్ పనుల పురోగతిపై స్పష్టత ఇవ్వాలి.. పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలిమున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ఖర్చుల వివరాలను వెల్లడించాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ పర్వతాలు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశాల్లో ఆమోదించిన తీర్మానాల ఆధారంగా ఎన్ని పనులకు టెండర్లు పిలిచారు. ఎన్ని పనులు పూర్తయ్యాయి. ఎన్ని పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. ఇంకా ఎన్ని పనులు ప్రారంభం కావాల్సి ఉంది? అనే వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.అలాగే ఆయా అభివృద్ధి పనులకు ఎంత మేర నిధులు ఖర్చు చేశారు. ఏయే నిధుల నుంచి నిధులు కేటాయించారు? ఏ విభాగానికి ఎంత మొత్తం వెచ్చించారు. తదితర పూర్తి వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులుగా పట్టణ అభివృద్ధి పనులపై సమాచారం తెలుసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.మరోవైపు పట్టణంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పారదర్శకత ఉండాలని, ప్రజాధనం వినియోగానికి సంబంధించిన ప్రతి వివరాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని బీజేపీ కౌన్సిలర్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌లపై రవాణా శాఖ అధికారులకు దిశానిర్దేశం

జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.చంద్రశేఖర్ గౌడ్

ఆర్మూర్, నవంబర్ 11 (జనంసాక్షి):
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులతో జిల్లా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ ఉప రవాణా కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును తనిఖీ చేశారు. అనంతరం నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆయా కార్యాలయాల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ఆదాయ వసూళ్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కౌంటర్ వారీగా, క్లర్క్ వారీగా నిర్వహిస్తున్న లావాదేవీలను పరిశీలించారు.లెర్నర్ లైసెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ , వాహనాల ఫిట్‌నెస్ మరియు రిజిస్ట్రేషన్ రెన్యువల్ విభాగాల పనితీరును సమీక్షించి, ప్రజలకు సేవలందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.వాహన,సారథి పోర్టళ్లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. స్మార్ట్ కార్డుల ప్రింటింగ్,డిస్పాచ్ ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌స్పెక్టర్ వారీగా రెవెన్యూ వసూళ్లను సమీక్షించి, ప్రభుత్వ ఆదాయ లక్ష్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వాహనాలపై ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాలని, అధిక లోడుతో నడిచే వాహనాలపై తనిఖీలు ముమ్మరం చేసి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్యాలయ ప్రాంగణంలో అనధికార వ్యక్తులు, మధ్యవర్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించాలని, కార్యాలయ కార్యకలాపాల్లో పారదర్శకత, క్రమశిక్షణ, జవాబుదారీతనాన్ని పాటించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ ఎం.చంద్రశేఖర్ గౌడ్,ఇతర అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు రవాణా శాఖ సేవలను వేగవంతంగా,పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం,ఆదాయ వసూళ్ల మెరుగుదల,రహదారి భద్రత, సమర్థవంతమైన ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రెండు జిల్లాల అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ జి.దుర్గ ప్రమీల, డిటిఓ రమేష్ రాథోడ్,ఆర్టీవో టి. సంతోష్ కుమార్, ఆర్టీవో కామారెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఎంవిఐలు అశ్వంత్ కుమార్,రాహుల్, ప్రదీప్, ఏఎంవిఐ లు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.





పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష

జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

ఆర్మూర్, నవంబర్ 11 (జనంసాక్షి):
ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న కేసుల పురోగతిపై జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో సమగ్ర సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలు ముగింపు కార్యక్రమము నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలో నవంబర్ 25 నుండి 28 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి వస్తున్నటువంటి క్రీడాకారులకు,ముఖ్య అతిథులకు ఎక్కడ ఎలాంటి లోటు పాటు లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని,క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని తెలియజేశారు.డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని,అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష జరిపారు.ముఖ్యంగా హత్య , హత్యాయత్నం,చోరీలు,మహిళలపై నేరాలు,సైబర్ మోసాలు,డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా,పేకాట, గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని రౌడీషీటర్లు,పాత నేరస్తులు,బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి,అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, సిసిఆర్బి ఎసిపి గురునాయుడు,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్,సీ.ఐ లు,ఎస్హెచ్ఓలు,ఎస్.ఐ లు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బ్లూ బెల్స్ మోడల్ స్కూల్లో రక్త దాన శిబిరం

పిట్లం నవంబర్ 11(జనం సాక్షి)
పిట్లం మండల కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బ్లూ బెల్స్ మోడల్ స్కూల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎస్ ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని సూచించారు.విద్యార్థులకు రక్తదానం పట్ల అవగాహన కల్పించారు. ఈ రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంజీవరెడ్డి 68వసారి రక్తదానం చేసి ఆయన ఎందరి కో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ శిబిరంలో 40 యూనిట్స్ రక్తం సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ మెంబర్ జైపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ దస్తీరం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్, జోన్ చైర్మన్ నారాయణ, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాగిర్తిపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై అనిల్

భిక్కనూరు నవంబర్ 11 (జనంసాక్షి):



భిక్కనూరు మండలంలోని భాగిర్తిపల్లి గ్రామంలో ప్రజల భద్రతకు నేరాల నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు బుధవారం భిక్కనూరు ఎస్సై ఎస్. అనిల్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో జరిగే అనుమానస్పద కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు ఏదైనా నేరం జరిగిన సందర్భంలో నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు, ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామ ప్రజలకు, సంబంధిత ప్రజా ప్రతినిధులకు భిక్కనూరు ఎస్సై అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ భద్రతే లక్ష్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తంపరిచారు.

ఉపాధి హామీ మేట్లకు శిక్షణ

కూలీల సంఖ్యను పెంచాలి : ఎంపీడీవో

పెద్ద కొడప్గల్ నవంబర్ 11 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ అధ్యక్షతన ఉపాధి హామీ మేట్లకు శిక్షణ ఇచ్చారు. ప్రతి నలపై మంది కూలీలకు ఒక మేటు ఉండాలని, పనులను గుర్తించి కొలతల ప్రకారం పనులు చేయించాలని, కూలీల సంఖ్యను పెంచాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఏపీవో సుదర్శన్, టీఏలు, మేట్లు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం



ఆర్మూర్, నవంబర్ 11 (జనంసాక్షి):
ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నిత్య పూజ, నిత్య అన్నదానం ఘనంగా నిర్వహించారు.నగేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మంత్రోచ్చారణతో,అయ్యప్ప స్వాములు అందరూ పూజలు చేశారు.అయ్యప్ప సేవా సమితికి నిత్య అన్నదానానికి దాతల సహకారం గొప్పదని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు పుట్టి మురళి,మిాసాల రవి,కోశాధికారి గాజారెడ్డి నర్సారెడ్డి, సహాయ కోశాధికారి షేర్ ఒడ్డెన్న, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

భిక్కనూరు నవంబర్ 11 (జనంసాక్షి):
భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్ పాటిల్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ తరగతి గదిలో మరియు ఇంటి వద్ద విశాలమైనటువంటి వెలుతురు ఉండే వాతావరణంలో విద్యను అభ్యసించాలని సూచించారు. ఈసందర్భంగా డాక్టర్ రవీందర్ పాటిల్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 6 మండలలో పరిధిలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సుమారుగా 18 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తామని ప్రతిరోజు ఒక మండలంలో ఒక పాఠశాల విద్యార్థులను తీసుకొని కంటి పరీక్షలు నిర్వహిస్తున్నమని తెలిపారు.ఈకంటి పరీక్షల్లో దృష్టిలోపం,రీడింగ్ విధానంలో లోపం ఉన్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటరమణ,సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై నిర్వహించే ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థి తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.



అర్బన్ ప్రాంతాలలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

ఫ్లాట్ల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

అర్హత నిబంధనలు

దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడా సొంత ఇల్లు లేదా ఫ్లాట్ ఉండకూడదని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించకూడదని, ఫ్లాట్‌ను 10 సంవత్సరాల పాటు విక్రయించడం లేదా అద్దెకు ఇవ్వడం అనుమతించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే బ్యాంకు మార్ట్ గేజ్‌కు అనుమతి ఉంటుందని సూచించారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు, ఒకే ఫ్లాట్‌కు మాత్రమే అవకాశం కల్పిస్తారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే వారు మాత్రమే ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులను కలెక్టర్ పేర్కొన్నారు.

చెల్లింపుల విధానం

ఫ్లాట్ కోసం ఎంపిక అయిన లబ్ధిదారులు తమ వాటా మొత్తాన్ని విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక కేటాయింపు సమయంలో రూ.1 లక్ష, ఆర్‌సీసీ నిర్మాణం పూర్తయినప్పుడు రూ.1 లక్ష,, ఫినిషింగ్ దశలో రూ.1 లక్ష, నిర్మాణం పూర్తయి ఫ్లాట్ అప్పగించే సమయంలో మిగిలిన మొత్తం వాటాను చెల్లించాలని అన్నారు.

ఎంపిక ప్రక్రియ

అర్హులైన దరఖాస్తుదారులను గుర్తించేందుకు ముందుగా ఐడీ వెరిఫికేషన్ నిర్వహిస్తారని, అనంతరం లాటరీ విధానం ద్వారా ఫ్లాట్లు కేటాయించి, ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని కలెక్టర్ వివరించారు.

దరఖాస్తు విధానం, చివరి తేదీ

అర్హులైన అభ్యర్థులు సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు డిసెంబర్ 05 చివరి తేదీ (05-12-2026) అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 ను సంప్రదించవచ్చని సూచించారు. అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.



కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సహకార అధికారి రామ్మోహన్

సదాశివనగర్, నవంబర్ 11 (జనంసాక్షి):

మండలంలోని సదాశివనగర్, తిర్మన్‌పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా సహకార అధికారి రామ్మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు కేంద్రాలకు వస్తే కొనుగోలు చేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల వరి ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎఫ్‌ఏక్యూ (ఈంఖి) నిబంధనలను వివరించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తప్పనిసరిగా జల్లెడ పట్టి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి జె. నగేష్, సదాశివనగర్ సహకార సంఘం అధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు, కార్యదర్శి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ విశ్వవిద్యాలయంలో "కిల్ ద క్యాన్సర్" ఎలొక్యూషన్ పోటీ సెమీ ఫైనల్స్ విజయవంతం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి:తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఔూా) సెల్ ఆధ్వర్యంలో, ఎూఐఆూఔ సహకారంతో "ఐఎఒఒ ఎఊఇ అంఔఅఇఖీ" ఎలొక్యూషన్ పోటీ ? 2026 విశ్వవిద్యాలయ స్థాయి సెమీ ఫైనల్స్ నవంబర్ 11న తెలంగాణ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ విశ్వవిద్యాలయ ఔూా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డా. శ్రీనివాస్, డా. గోపిరాజ్ తలారి, డా. లక్ష్మి, శ్రీమతి సుమలత, డా. ఆనంద్ తుమ్మ, డా. అలీమ్ ఖాన్, డా. నరేష్ వ్యవహరించారు. ఈ పోటీలో 25 కళాశాలల నుంచి మొత్తం 65 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్యాన్సర్‌పై అవగాహన, నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి అంశాలపై తమ వక్తృత్వ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు నిమిషాల సమయం కేటాయించారు.పోటీల అనంతరం న్యాయనిర్ణేతలు విద్యార్థుల ప్రతిభను వివిధ ప్రమాణాల ఆధారంగా పరిశీలించి, తదుపరి విశ్వవిద్యాలయ స్థాయి ఫైనల్స్‌కు 10 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఎలొక్యూషన్ పోటీ కన్వీనర్ డా. ఎన్. స్వామి కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు, సామాజిక బాధ్యత మరియు ఆరోగ్య చైతన్యాన్ని ప్రోత్సహించే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎూఐఆూఔ ప్రతినిధులు, విశ్వవిద్యాలయ అధికారులు, న్యాయనిర్ణేతలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఔూా ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు పాల్గొన్న విద్యార్థులకు ఔూా సెల్ కృతజ్ఞతలు తెలియజేసింది.

విద్యార్థుల కలలు, ఆశయాలకు వేదికగా 'వాల్ ఆఫ్ డ్రీమ్స్'

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి: విద్యార్థుల కలలు, ఆకాంక్షలు, భవిష్యత్తు లక్ష్యాలకు సృజనాత్మక రూపమిస్తూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 ఆధ్వర్యంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో 'వాల్ ఆఫ్ డ్రీమ్స్ మై డ్రీమ్, మై ఎడ్యుకేషన్, మై ఫ్యూచర్' పేరిట వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం (టూటా) అధ్యక్షులు డాక్టర్ ఎ. పున్నయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య అనేది కేవలం జ్ఞాన సముపార్జనకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి, దేశ ప్రగతికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. యువతలోని సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలు, సామాజిక బాధ్యతే వికసిత భారత్-2047 లక్ష్య సాధనకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమ నిర్వాహకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలను గుర్తించి, వాటిని వ్యక్తీకరించడంతో పాటు ఆ కలల సాకారానికి అవసరమైన ఆత్మవిశ్వాసం, సంకల్పబలం పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆలోచనలకు స్వేచ్ఛనిస్తూ, వారిలో సృజనాత్మకతను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. విద్య ద్వారా వ్యక్తిగత అభివృద్ధిని సాధించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కలలు, ఆశయాలు, భవిష్యత్తు లక్ష్యాలు, వినూత్న ఆలోచనలను రంగురంగుల కాగితాలపై రాసి 'వాల్ ఆఫ్ డ్రీమ్స్'పై అతికించారు. ఉన్నత విద్య, పరిశోధన, ఉద్యోగ సాధన, ఆవిష్కరణలు, సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో తమ ఆకాంక్షలను వ్యక్తపరిచారు. విద్యార్థుల ఆలోచనలు, ఆశయాలతో నిండిన 'వాల్ ఆఫ్ డ్రీమ్స్' కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ప్రతి గొప్ప సాధన ఒక కలతోనే ప్రారంభమవుతుంది' అనే సందేశాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. తమ కలలను బహిరంగంగా వ్యక్తపరచడమే కాకుండా వాటి సాధనకు కృషి చేయాలనే సంకల్పాన్ని విద్యార్థులు చాటారు. కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.



జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహణ

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి:

తెలంగాణ యూనివర్సిటీలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గోపీశెట్టి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరుకాగా, మైనారిటీ సెల్ డైరెక్టర్ డా. మహమ్మద్ అబ్దుల్ ఖవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ంఒజుం) అధ్యక్షుడు డా. ఏ. పున్నయ్య, ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ మూసా ఖురేషి, ప్రొఫెసర్ గుల్-ఎ-రాణా, ప్రొఫెసర్ పార్వతి, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, నాగరాజు, చక్రవర్తి తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సమానత్వానికి, ఆధునిక భారత విద్యావ్యవస్థ నిర్మాణానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

లింబాద్రి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

భీంగల్ నవంబర్ 11 జనంసాక్షి:



ఈ నెలలో జరగనున్న ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం లింబాద్రి గుట్ట (నింబాచల) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక జాతర సందర్భంగా నిర్వహించనున్న స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ ప్రధాన అర్చకులు వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు అందజేశారు.



బాలికల విద్య అభివృద్ధికి మౌలానా కృషి

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి:

దేశంలో బాలికల లో నిరక్షరాస్యత నిర్మూలన , బాలికల విద్య అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అనిర్వచనీయమైన కృషి చేశారని నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ గంధం బుద్ధిరాజ్ అన్నారు. బుధవారం మౌలానా జయంతి "జాతీయ విద్య దినోత్సవం" సందర్భంగా ప్రిన్సిపల్ ఆయన చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన కళాశాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి దేశానికి విద్య శాఖ మంత్రిగా, బాలికల విద్య ప్రాధాన్యతను గుర్తించి దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. విద్య అభివృద్ధికి ఆయన చేసిన కృషికి భారతరత్న పురస్కారం లభించిందని, ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ఫయీముద్దీన్, అనిస్ ఫాతిమా, సురాయ ఆఫ్రీన్,ఫరీసుద్దీన్, తథసుం నాజ్, యూనుస్, తదితరులు మౌలానా చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

యూఏఈ లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి విజేత..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి:



తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి కల్పన, శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దుబాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని వేల్పుల విజేత తెలిపారు. బుధవారం ఆమే ఓ ప్రకటన విడుదల చేశారు. యూఏఈ దేశంలో ఉద్యోగ అవకాశాల కోసం టామ్ కామ్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉచిత విమాన టికెట్, వసతి, భోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. 22 సంవత్సరాల నుంచి 42 సంవత్సరాల వయసు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జనరల్ హెల్పర్స్ కు 27,080/- వద్రంగి 34,830/-, స్టీల్ ఫిక్సర్లు 34,830/-, మేస్త్రి లకు 34,830/- రూపాయల వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ 08035524946, లేదా 98489 13160, నంబర్లను గాని, నగరంలోని శివాజీ నగర్ ఐటిఐ క్యాంపస్ లో గల జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చున్నారు.



ఎల్లారెడ్డిలో ఓటరు జాబితా సవరణలపై

అఖిలపక్ష సమావేశం

ఎల్లారెడ్డి జనం సాక్షి నవంబర్ 11:

ఎల్లారెడ్డి :ఎల్లారెడ్డి పట్టణం లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటరు జాబితా సవరణలపై ఈరోజు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ రోడ్డ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఓటరు జాబితా సవరణలకు సంబంధించిన దరఖాస్తుల పురోగతిని అధికారులు వివరించారు.దరఖాస్తుల వివరాలు

తెలిపారు. ఇప్పటివరకు

మొత్తం దరఖాస్తులు: 36,787

కొత్త ఓటర్ల నమోదు:6,755

పేర్ల తొలగింపు దరఖాస్తులు:24,144

సవరణల దరఖాస్తులు:5,888

వీటిలో ఇప్పటి వరకు 32,777 దరఖాస్తులు పరిష్కారమయ్యాయి, 2,941 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి, మరో 1,089 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.

పెద్ద వాల్గోట్‌లో మెడికవర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



సిరికొండ, నవంబర్ 11 జనంసాక్షి:

సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో బుధవారం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ రాము, పంచాయతీ కార్యదర్శి రాజు, వైద్యులు మోహన్, రాజశ్రీ, సునీతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిపుణుల మార్గదర్శనం

అంతర్జాతీయ నిపుణుల సలహాలతో కెరీర్‌పై అవగాహన



సిరికొండ, నవంబర్ 11 (జనంసాక్షి):

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, ఉన్నత విద్యావకాశాలు, భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన కల్పించేందుకు సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో 'మెంటరింగ్ బై ఎమినెంట్ ఎక్స్‌పర్ట్స్ ఇంటర్నేషనల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వతేజస్ సంస్థ ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మహిపాల్ హాజరై విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విస్తృతమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, నూతన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ అభిరుచులు, సామర్థ్యాలను గుర్తించి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. ఉన్నత విద్యావకాశాలు, వివిధ కెరీర్ మార్గాలు, పోటీ పరీక్షల సన్నద్ధత, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. అపజయాలకు భయపడకుండా పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు తరగతి గది బోధనతో పాటు నిపుణుల మార్గదర్శకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రపంచస్థాయి పరిజ్ఞానం, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే పాఠశాల లక్ష్యమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉన్నత అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉన్నత ఆశయాలు, లక్ష్య సాధన పట్ల ఆసక్తిని పెంపొందించింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మహిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



శివాజీ బీడీ బ్రాంచీలను వెంటనే తెరిచి పని కల్పించాలి

లేబర్ ఆఫీస్ ఎదుట బీడీ కార్మికుల భారీ ధర్నా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనంసాక్షి:

శివాజీ బీడీ ఫ్యాక్టరీ బ్రాంచీలను వెంటనే తెరిచి, బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం (11-11-2026) నిజామాబాద్ లేబర్ ఆఫీస్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి సుమారు 1,500 మందికి పైగా కార్మికులు, కమిషన్ దారులు ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం లేబర్ అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. యాజమాన్యం నెలకు కేవలం 8 రోజులు మాత్రమే పని ఇవ్వడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 1,000 బీడీలు చొప్పున నెలకు కనీసం 26 రోజుల పాటు పని కల్పించాలని డిమాండ్ చేశారు.?పని లేని రోజులకు వేతనం: యాజమాన్యం పని ఇవ్వని రోజులకు కూడా కార్మికులకు కూలి చెల్లించాలి.?నాణ్యమైన తంబోకు/ఆకు: 1,000 బీడీలు చుట్టడానికి సరిపోయేంత నాణ్యమైన తునికి ఆకును సరఫరా చేయాలి.బీడీల 'చాట్' (రిజెక్షన్) చేసే పద్ధతిని తక్షణమే మానుకోవాలి. ఒకవేళ చాట్ చేస్తే ఆ బీడీలను కార్మికులకే తిరిగి ఇచ్చి, వాటికి సంబంధించిన కూలీని చెల్లించాలి.బ్రాంచీల్లో పనిచేస్తున్న నాన్-పీఎఫ్ (ఐనీని-ఖఈ) కార్మికులందరికీ వెంటనే పీఎఫ్ నంబర్లు కేటాయించాలి.?బ్రాంచీల పునఃప్రారంభం: మూతపడిన శివాజీ బీడీ బ్రాంచీలను వెంటనే తెరిచి కార్మికులందరికీ పని కల్పించాలి.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎన్. వెంకటి, ఉపాధ్యక్షులు మల్లేష్, సహాయ కార్యదర్శి దాసరి కిషన్, బీడీ కమిషన్ దారుల యూనియన్ జనరల్ సెక్రెటరీ టి. నరసయ్యలతో పాటు ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన బీడీ కమిషన్ దారులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 జనం సాక్షి:

స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ భుజంగరావు కొనియాడారు. అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యా ప్రాముఖ్యతను గుర్తించాలని పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





అండర్ 17 ఖోఖో లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 11, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న బి. సిద్ధ అండర్ 17 ఖోఖో పోటిలో పాల్గొన్నగా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటిలిలకు ఎంపిక కావడం జరిగిందని బుధవారం కరస్పాండెంట్ యండి. లతీఫ్ తెలిపారు. మంగళవారం రోజున జోనల్ లేవల్ పెద్దపల్లిలో నిర్వహించిన అండర్ 17 ఖోఖో పోటీలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన బి. సిద్ధ పాల్గొనడం జరిగిందన్నారు. అందులో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెల 13,14,15 తేదిలలో హైదరాబాద్‌లో క్షమిర్పేట్‌లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సిద్ధను కరస్పాండెంట్ యండి లతీఫ్, డైరెక్టర్ నయిమా, ఆశ్రఫ్, ప్రిన్సిపాల్ శరత్ కుమార్, ఉపాధ్యాయురాలు అనిలా, హామీద, పిఈటిలు భరత్, రాకేష్, దివ్యలు అభినందించారు.

స్మార్ట్ క్లాస్ తరగతి గదులను ప్రారంభించిన మండల విద్యాధికారి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 11, (జనంసాక్షి) :



ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, గొల్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ స్మార్ట్ క్లాస్‌లను మండల విద్యాధికారి జి. కృష్ణహరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపో మాట్లాడుతూ దుమాల గ్రామంలో హెచ్‌డిఎఫ్‌సి పరివర్తన సంబంధించి సిఎస్ఆర్ నిధులతో స్మార్ట్ క్లాసును ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి ప్రపంచంలో విద్యార్థులు డిజిటల్ విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్మార్ట్ క్లాస్‌ల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల మరింత సులభంగా ఆసక్తికరంగా అర్థమవతుఆయని తెలిపారు. స్మార్ట్ క్లాసులో డిజిట్ బోధన ద్వారా విద్యార్థులలో మరింత విశావగాహనను పెంపొందించడం జరుగుతుందని, విద్యార్థులు పాఠ్యాంశాలను వినడమే కాకుండా అట్టి విషయాలను చూస్తూ వినడం వలన మరింత ఎక్కువ అవగాహన అవుతుందని అని ఈ స్మార్ట్ క్లాసులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మురళీధర్, ఏఏపిసి చైర్మన్ జనగామ రమ, గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే దుమాల గ్రామంలో గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్, ఏఏపిసి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామచంద్రం, ఉపాధ్యాయుఇ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రైతుల పెట్టుబడి నష్టపోకుండా ఉండేందుకే ఆరుతడి పంటలు - గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్



సుల్తానాబాద్,నవంబర్ 11(జనంసాక్షి) :

వేసవిలో ఎల్ నీ నో వా ప్రభావం ఉంటుందని రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోకుండా ఉండేందుకు ఆరు తడి పంటలు సాగు చేయాలని ఐత్రాజ్‌పల్లి గ్రామ సర్పంచ్ ది కొండ భూమేష్ పేర్కొన్నారు. బుధవారం ఐతరాజ్ పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దీకొండ భుమేష్ అధ్యక్షతన ఎల్ నినో ప్రభావం యాసంగి లో పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో యాసంగిలో నీటి ఎద్దడి తీవ్ర స్థాయిలో ఉంటుందని,దానికి అనుగుణంగా పంట ప్రణాళికలు సిద్ధం చేయాలని, రైతులు పెట్టుబడి నష్టపోకుండా ఉండడానికి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.అందుబాటులో ఉన్న విత్తనాల గురించి అవగాహన కల్పించి రైతులు ఆరుతడి పంటలే వేసుకునేలా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఎల్లాల భాస్కర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన



సుల్తానాబాద్,నవంబర్ 11(జనంసాక్షి) :

భూసార పరిరక్షణ పై రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలంలోని కొదురుపాక గ్రామంలో భూసార పరిరక్షణే ధ్యేయంగా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం, ఎల్నినో ప్రభావం ఆరుతడి పంటల పై సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్ పెద్దపల్లి కాంతారావు మాట్లాడుతూ,వరి కొయ్యకాలు తగలబెట్టకుండా తిరిగి భూమిలో కలియ దున్నుకోవాలని,వర్మీ కంపోస్టు తయారీ విధానం,ఆయిల్ పామ్,కూరగాయల సాగు గూర్చి వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి డి. ప్రశాంత్ (ఎల్నినో) విపత్తు వర్షభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న ,నువ్వులు వేరుశనగ అపరాల వంటి పంటలు వేసుకోవాలని వాటి సాగు వివరాలను రైతులకు తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డా. వినోద్ కార్యక్రమానికి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.భూసార పరీక్ష విధానం భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాను సేకరించి వ్యవసాయ శాఖ కు ఇచ్చినట్లయితే ల్యాబ్ కు పంపించి ఫలితాలను రైతులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సట్టు ఉత్తమ కుమారి వార్డు సభ్యులు గ్రామ సెక్రటరీ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

పల్లె శ్రీనివాస్ కు ఘన సన్మానం

సుల్తానాబాద్,నవంబర్ 11(జనంసాక్షి) :

మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పల్లె శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో,బుధవారం అంబేద్కర్ నగర్లో పల్లె శ్రీనివాస్ కు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్, సంఘం అధ్యక్షులు ఆసంపల్లి కనుకయ్య, న్యాతరి మహేందర్, తిప్పారపు దివాకర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సురేష్ సతీష్ కృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.





గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

సుల్తానాబాద్,నవంబర్ 11(జనంసాక్షి) :

సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై గర్రెపల్లి ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ బి. రామిరెడ్డి ప్రవచనకర్త ఎస్వీ నాయక్, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు,ఎస్ఐ చంద్రకుమార్, ఎలిగేడు ఎస్ఐ మధుకర్,కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ సుధాకర్,పోలీసు సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు మైక్ సెట్,కుర్చీలు విరాళం..

స్వర్గీయ దేశిని చినమల్లయ్య వర్ధంతి సందర్భంగా అందజేత..

చిగురుమామిడి నవంబర్ 11 (జనంసాక్షి):



స్వర్గీయ దేశిని చిన మల్లయ్య 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు.చిన మల్లయ్య కుమారుడు దేశిని లక్ష్మణ్,వారి తమ్ముడు,తోబుట్టువులతో కలిసి బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన వస్తువులను బహుకరించారు.ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలకు ఒక ఫోర్-టేబుల్ ట్రాలీ మైక్ స్పీకర్ సెట్‌ను అందజేశారు. అలాగే లాలయ్యపల్లి పాఠశాల విద్యార్థుల కొరకు 30కుర్చీలను, సంఘం వాడ బొమ్మనపల్లి పాఠశాలకు 20కుర్చీలను (మొత్తం 50 కుర్చీలు) కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ స్వీట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాత దేశిని లక్ష్మణ్ మాట్లాడుతూ భవిష్యత్తులోనూ పాఠశాలలకు ఎలాంటి అవసరాలు ఉన్నా తమ కుటుంబం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని, విద్యార్థుల ఉన్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.గతంలోనూ వీరు బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలకు 20కుర్చీలను విరాళంగా అందించిన సంగతిని ఈ సందర్భంగా గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు.పాఠశాలల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న దేశిని కుటుంబానికి పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్, రాజేశ్వర్ రెడ్డి,సుజాత, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, అరుణ, జ్యోతి, విశ్రాంత ఉపాధ్యాయులు దేశిని వెంకట రాజయ్య,గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.